గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. రాజా ఇలాంగో

క్రిమినల్ అప్పీలు నెంబరు.1164/2015

తీర్పు:

ఐపిసి సెక్షన్ 306 క్రింద, శిక్షింపదగిన నేరమునకు, ప్రతివాదులు 2 నుండి 8/ఎ1, ఎ2, ఎ4, ఎ6, ఎ7, ఎ8, మరియు ఎ10 లను నిరపరాధులుగా, ప్రిన్సిపల్ అసిస్టెంటు సెషన్స్ జడ్జి, మెహబూబ్ నగర్, ద్వారా ఎస్.సి.నెం. 137/2014 లో తేది.16-10-2015న జారీ చేయబడిన నిర్దోషిత్వ ఉత్తర్వును సవాలు చేస్తూ సిఆర్‌పిసి సెక్షన్ 372 నిబంధన ద్వారా వేడుకొనుచూ, అసలు ఫిర్యాదులు/అప్పీలు దారులు ప్రస్తుత క్రిమినల్ అప్పీలును దాఖలు చేసిరి.

2. ప్రాసిక్యూషన్ కేసు క్లుప్తంగా ఈ క్రింది విధంగా ఉంది:

23.07.2013న సుమారు 20.00 గంటలకు, A-1, A-2, A-4, A-6, A-7, A-8 & A-10 వాస్తవ ఫిర్యాదుదారుని ఇంటికి వచ్చారు, అతను P.W.1. , A-1 కుమార్తె తప్పిపోయిన కారణంగా P.W.1 భర్త తుక్యాను దుర్భాషలాడి కొట్టారు. పి.డబ్ల్యు 1 భర్త, తుక్య నిరాశకు గురయ్యాడు మరియు అదే రోజు రాత్రి సుమారు 12.00 గంటలకు , అతను పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.తద్వారా, A-1, A-2, A-4, A-6, A-7,

A-8& A-10 ఐపిసి సెక్షన్ 306 కింద నేరానికి పాల్పడ్డారు. అందుకే ఈ ఫిర్యాదు చేశారు.

3. గౌరవనీయ ఫస్ట్ క్లాస్ జుడీషియల్ మేజిస్ట్రేట్, కల్వకుర్తి ఎ1, ఎ2, ఎ4, ఎ6, ఎ7, ఎ8, మరియు ఎ10 లను ఐపిసి సెక్షన్ 306 క్రింద శిక్షింపదగు నేరముపై,విచారణ జరిపి సిఆర్‌పిసి సెక్షన్ 207 క్రింద చట్టపరంగా, అవసరమైన పత్రములను ఇచ్చిన తరువాత తేది.26-03-2014 కమిటల్‌ప్రొసీడింగ్స్‌తో ఐపిసి సెక్షన్ 209 , క్రింద మరియు ఆరోపిత నేరము ఐపిసి సెక్షన్ 306 క్రింద ప్రత్యేకించి సెషన్సు కోర్టుచే విచారణ జరుప వల్సియున్నందున మోహబూబ్ నగర్ సెషన్స్ కోర్టుకు స్వాధీనం చేయబడినది. ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్సు జడ్జి, మోహబూబ్ నగర్, సదరు ఆరోపిత నేరమునకు కేసుకు తీసుకుని మరియు అసిస్టెంటు సెషన్సు జడ్జి, మోహబూబ్ నగర్ కోర్టుకు చట్ట రీత్యా విచారణ మరియు పరిష్కారము కొరకు అప్పగించబడినది.

4. నిందితులను స్వాధీనంలోనికి తీసుకున్న తరువాత, వివేకవంతుడైన సెషన్సు జడ్జి, ఐపిసి.సెక్షన్ 306 క్రింద, ఎ1, ఎ2, ఎ4, ఎ6, ఎ7, ఎ8 మరియు ఎ10లపై ఆరోపణలను రూపొందించారు. ఆరోపణలను తెలుగులో వారికి చదివి, వినిపించి వివరించగా వారు నేరము చేసినట్లు ఒప్పుకొనలేదు మరియు విచారణకు కోరెను.

5. ప్రాసిక్యూషన్ కేసును నిరూపించుటకు పి.డబ్ల్యులు.1 నుండి 6 వరకు పరిశీలించబడినారు. మరియు ఇ.ఎక్స్.పి.1 నుండి 7 వరకు గుర్తించబడినారు.

6. ప్రాసిక్యూషన్ తరపున సాక్ష్యమును పూర్తయిన తర్వాత సి.ఆర్.పి.సి. సెక్షన్ 313 క్రింద నిందితులు పరీక్షించబడినారు మరియు నేరారోపణలు బలపర్చు సాక్ష్యములు వారికి చూపబడినవి వాటిని వారు తిరస్కరించారు. నిందితుల తరపున ఎవరిని పరీక్షించలేదు, మరియు ఏ సాక్ష్య పత్రములు గుర్తించబడలేదు.

7. ప్రవేశపెట్టబడిన సాక్ష్యము ఆధారముగా మరియు విస్తృత చర్చ తరువాత, ఐపిసి సెక్షన్ 306 క్రింద నేరమునకు ఎ1, ఎ2, ఎ4, ఎ6, ఎ7, ఎ8, మరియు ఎ10 లు నిరపరాధులుగా గుర్తించి నిర్దోషులుగా నిర్ధారించినారు. దీనినే సవాలు చేస్తూ వాస్తవ ఫిర్యాది ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

8. వాదనలు వినిన తదనంతరము ,రికార్డులోని సాక్ష్యములను పరిశీలించబడినవి.

9. విద్యావంతుడైన ట్రయల్ జడ్జి , ప్రత్యక్ష సాక్షులుగా చెప్పబడుతున్న పి.డబ్ల్యు.1 మరియు 2ల యొక్క సాక్ష్యము మరియు సాక్ష్యము రీత్యా ఒక దానితో మరొకటి వైరుధ్యముగా ఉన్న కారణముగా, ఎ1, ఎ2, ఎ4, ఎ5, ఎ7, ఎ8 మరియు ఎ10 లను నిర్దోషులుగా నిర్ధారించినారు. పి.డబ్ల్యు.1 ప్రకారం, ఈ సంఘటన ఆమె ఇంట్లో జరిగినది, కానీ, పి.డబ్ల్యు.1 యొక్క కుమారుడైన పి.డబ్ల్యు.2 ప్రకారం, సంఘటన వారి దుకాణంలో జరిగింది మరియు పి.డబ్ల్యు-2 యొక్క సాక్ష్యము కూడా చాలా నమ్మదగినదిగా లేదు మరియు కోర్టు ముందు తన కథనాన్ని ఇంతకు ముందు

దర్యాప్తు అధికారి ముందు పేర్కొన్న దాన్ని కన్నా మెరుగుపర్చి పేర్కొన్నాడు

మరియు క్రాస్ –ఎక్జామినేషన్, సంఘటన గురించి ఫోన్ లో విన్నట్లు ఇంటికి వచ్చి మరియు సంఘటన గురించి వినినట్లు మరియు తన తండ్రిని కొట్టడం చూసినట్లు అతను అంగీకరించినాడు. అందువలన, పి.డబ్ల్యు.2, అంగీకరించినట్లు గానే, సంఘటనకు ప్రత్యక్ష సాక్షి కాదు, అయితే సంఘటన జరిగిన సమయంలో పి.డబ్ల్యు.1 అక్కడ ఉన్నది.

10. వివేకవంతులైన, ట్రయల్ జడ్జి, ప్రవేశ పెట్టబడిన సాక్ష్యాలు పైన మాత్రమే ఆధారపడకుండా, గంగుల మోహన్ రెడ్డి మరియు స్టేట్ ఆఫ్ ఎపి1 అను ప్రచురితమైన సుప్రీం కోర్టు తీర్పుపై కూడా ఆధార పడెను, **అందువలన సుప్రీం కోర్టు క్రింది విధంగా పేర్కొన్నది:**

"ప్రేరేపించటం అనేది ఒక వ్యక్తిని ప్రేరేపించే మానసిక ప్రక్రియ లేదా ఉద్దేశ పూర్వకంగా ఒక పని చేయుటంలో ఒక వ్యక్తికి సహకరించడం. ఆత్మహత్య చేసుకొనుటలో ప్రేరేపించుటలో లేక సహకరించుటలో నిందితుని రూఢిమైన పాత్ర లేనిచే దోషిత్వ నిర్ణయము నిలువ జాలదు. కనుక, నేరము చేయుటకు స్పష్టమైన నేరచింతన,ఐపిసి.సెక్షన్ 306 క్రింద ఒక వ్యక్తిని దోషిగా పేర్కొనుటకు, ఉండి తీరవలెను. వేరు గత్యంతరము లేదని ఆత్మహత్యకు ప్రేరేపణ రుజువుకు, క్రియాశీలక లేక ప్రత్యక్ష చర్య మరియు అతను లేక ఆమె ఆత్మహత్య చేసుకునుటకు బలవంతము చేయుటలో ఉద్దేశ్య పూర్వక చర్య ఉండవలెను."

11. పరస్పర వైరుధ్యాలను, సబంధిత అసంభావ్యతలను పరిశీలించకుండా, మృతుని, నిందితుడు తిట్టి మరియు కొట్టేనను కారణంగా మృతుడు ఆత్మహత్య చేసుకొనేనని ప్రాసిక్యూషన్ కేసును మొత్తముగా స్వీకరించటం, అప్పుడు కూడా ఐపిసి సెక్షన్ 306 క్రింది నేరముగా ఉండదు. ఐపిసి సెక్షన్ 306 క్రింద నేరమును రుజువు చేయుటకు, ఆత్మహత్య చేసుకొనుట తప్ప వేరు దారి లేదని మృతుడుఆత్మహత్య చేసుకొనుటకు నిందితుల ప్రేరేపణే కారణమని నిర్దిష్ట సాక్ష్యము ఉండవలెను. అందువలన, విచారణ కోర్టు నమోదు చేసిన నిర్దోషిత్వ ఉత్తర్వు చట్ట ప్రకారమే ఉన్నదని ఈ కోర్టు అభిప్రాయ పడుతున్నది.

12. నిర్ధోషిగా చెప్పబడిన కేసులలో, విచారణ కోర్టు రెండు దృష్టి కోణములను పరిగణించి, అందులోని ఒక దృష్టి కోణము ఆధారముగా, అది నిందితునకు అనుకూలంగా ఉన్నదాని ఆధారంగా నిందితుని నిరపరాధిగా చెప్పినప్పుడు, ప్రాసిక్యూషన్ ప్రవేశ పెట్టిన సాక్ష్యము నిందితుని నేరము వైపునకు ధృఢంగా సూచించితే తప్ప, విచారణ కోర్టు తీర్పులో అప్పీలు కోర్టు జోక్యము చేసుకొనజాలదు. ప్రస్తుత కేసులో, విచారణ కోర్టు న్యాయమూర్తి అన్ని అంశములను పరిశీలించి నిందితుని నిరపరాధిగా ప్రకటించెను. అందువలన విచారణ కోర్టు నిరపరాధిగా పేర్కొన్న తీర్పులో కలుగ చేసుకొనుటకు ఈ కోర్టు సుముఖముగా లేదు. అప్పీలు విఫలమైనందు వలన కొట్టివేయబడుటకు అర్హమైనది.

13. ఆ ప్రకారంగా, మోహబూబ్ నగర్ ప్రిన్సిపల్ అసిస్టెంటు సెషన్సు జడ్జి, తేది.16-10-2015 నాటి ఎస్.సి.నెం.137/2014 లోని తీర్పును స్థిర పరచుచూ, ప్రస్తుత క్రిమినల్ అప్పీలు కొట్టి వేయబడినది.ఈ క్రిమినల్ అప్పీలులో, ఏవైనా ఇతర పిటిషనరు పెండింగులో ఉంటే అవి ముగించబడినవి.

రాజా ఇలాంగో, న్యాయమూర్తి

తేదీః జూలై 22,2016